'రైతులకు తగిన న్యాయం చేస్తాం'

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి రింగ్ రోడ్డు భూసేకరణ విషయంలో రైతులకు తగిన విధంగా న్యాయం చేస్తామని కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్లో రాయచోటి రింగ్ రోడ్డు భూసేకరణ పై రైతులతో కలెక్టర్ గిరీషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి రింగ్ రోడ్డు పెండింగ్‌లో ఉన్న భూ సేకరణలో భాగంగా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది, రిట్ పిటిషన్ ఎవరు వేశారు, అవార్డు పాస్ అయ్యాయా లేదా, పేమెంట్ చేశారా లేదా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రం అయినందున రాయచోటి రింగ్ రోడ్డు పెండింగ్ భూసేకరణ కోసం రైతులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఒక ధర నిర్ణయించడం జరుగుతుందని, ఎవరికి ఇబ్బంది లేకుండా న్యాయం చేస్తామని, అందరూ సహకరించాలని వారిని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, ఆర్‌డిఒ రంగస్వామి, సిపిఒ కృష్ణా నాయక్, ఆర్అండ్‌బి డిఇ సురేష్ నాయక్, తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

'మండలి' సందడి

- ఆశల పల్లకిలో సీనియర్ నేతలు
- మాజీ మంత్రి పిఆర్, ద్వారకకు దక్కేనా
- సంక్రాంతి అనంతరం ఎన్నికల వేడి

పజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో శాసనమండలి ఎన్నికల సందడి మొదలైంది. జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీల్లో ఇద్దరు టిడిపి ఎమ్మెల్సీలతో పాటు పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు మార్చితో గడువు ముగియనుంది. అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకులకు కేటాయించాల్సి ఉంది. జమ్మలమడుగుకు చెందిన పిఆర్, రాయచోటికి చెందిన ద్వారకనాథరెడ్డిలకు ఎటువంటి పదవులు కేటాయించని నేపథ్యంలో ఎమ్మెల్యే టికెట్‌కు పట్టుబట్టే అవకాశాలు ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని టికెట్ లభించడం కష్టసాధ్యమైన నేపథ్యంలో అధికార పార్టీ కత్తి మీద సాము చేయాల్సి ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకోవాలనే ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలను ఒక్కటి చేసి ఎన్నికల గోదాలో సత్తా చాటాలనే తపిస్తున్న ప్రతిపక్ష టిడిపి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ టికెట్ లభించని నేతలను గుర్తించి ఎమ్మెల్సీ పదవులను కేటాయించే చాణక్యాన్ని ప్రదర్శించాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ నాయకులకు అవకాశం లభించే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి.

ఆ ఇద్దరినీ పదవులు వరించేనా!

ఉమ్మడి జిల్లాలోని జమ్మలమడుగుకు చెందిన మాజీ మంత్రి పి.ఆర్, రాయచోటికి చెందిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఎమ్మెల్సీ పదవులు కేటాయించే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వీరిద్దరికీ ఎటువంటి నామినేటెడ్ పదవులు కేటాయించని నేపథ్యంలో తీవ్ర నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీ సమయంలోనూ ఊరించి ఉస్సూరుమనిపించిన నేపథ్యంలో చివరి విడతలో ఎమ్మెల్సీ పదవులు కేటాయించే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు. లేని పక్షంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుగుబాటు బెడదను ఎదుర్కొనే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంత జిల్లాలో పార్టీని సమైక్యంగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఎమ్మెల్సీ పదవులను కేటాయించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. లేనిపక్షంలో జమ్మలమడుగు, రాయచోటి అసెంబ్లీ అభ్య ర్థుల జయాపజయాలను ప్రభావితం కావడం తథ్యమనే వాదన వినిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను మినహాయించి ఎమ్మెల్సీ పదవుల నియామకాలను చేపట్టే అవకాశం ఉంది.

పట్టభద్ర, ఉపాధ్యాయ అభ్యర్థుల జోరు

ఉమ్మడి కడప జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవనున్న నేపథ్యంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, పిడిఎఫ్, ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. వైసిపి అభ్యర్థుల విజయానికి అందరితోడ్పాటు అవసరం. స్థానిక సంస్థల, గవర్నర్ కోటాల్లో ఎమ్మెల్సీ పదవుల కేటాయింపు వ్యవహారంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అ వసరం ఉరుముతోంది. ఇప్పటికే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయిన సంగతి తెలిసిందే. రెండు నెలల ముందు నుంచే అభ్యర్థులు ప్రచారమూ చేపట్టిన సంగతి తెలిసిందే.

సంక్రాంతి తరువాత పోరు ఉధృతం

సంక్రాంతి పండుగ అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారమూ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసిపి పట్టభద్ర, ఉపాధ్యాయ ఎన్నికలకు జరిగిన పోరులో వెన్నపూస గోపాల్‌రెడ్డి పట్టభద్ర ఎమ్మెల్సీతో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఐదేళ్ల పదవిలో ఉన్నప్పటికీ సామాన్యులకు ఎటువంటి ప్రయోజనమూ ఒనగూడని నేపథ్యంలో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయన కుమారుడు వెన్నపూస రవీంద్రారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయనే అంచనాలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల, గవర్నర్ కోటాలకు చెందిన నాలుగు ఎమ్మెల్సీ పదవుల కేటాయింపుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోని పక్షంలో అధికార వైసిపి బోల్తాపడే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

హైడ్రో పవర్ ప్రాజెక్టు వద్దేవద్దు

- కలెక్టర్‌కు బాధిత గ్రామ ప్రజల వేడుకోలు

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజలు

ప్రజాశక్తి-రాయచోటి

వీరబల్లి మండలం మాండవ్య నది పరీవాహక ప్రాంతమైన కల్లేవాళ్ళపల్లి వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టు పెట్టవద్దంటూ కళ్ళేవాళ్ళపల్లె, గడికోట, దిగురాచపల్లె, వంగిమల్ల ప్రజలు సోమవారం కలెక్టర్ గిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి గ్రామంలోని కల్లేవాళ్ళపల్లె వద్ద మాండవ్య నదిలో 1.17 టిఎంసిల నీటితో లోయర్ రిజర్వాయర్ నిర్మించి హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనివలన మాండవ్య నది పరీవాహక ప్రాంతమైన రాయచోటి నుండి గడిగోట వరకు 30 కిలోమీటర్ల పొడవునా వ్యవసాయ భూములకు నీటి కొరతతోమ పాటు తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆదోళన వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టును మాండవ్య నదిలో కళ్ళేవాళ్ళపల్లె వద్ద ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా ఈ సారవంతమైన భూములపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. వందలాది ఎకరాలు ప్రాజెక్టు కోసం సేకరించడానికి ప్రభుత్వం సిద్ధపడు పడుతున్నదని పేర్కొన్నారు. తమ భూములు వారికి అప్పజెపితే తాము జీవనభృతి కోల్పోయి రోడ్డుపై పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం కొండపై కూడా మరొక రిజర్వాయర్ నిర్మించి కింది రిజర్వాయర్ నుంచి కొండపై ఉన్న రిజర్వాయర్కు నీటిని సైక్లింగ్ చేసినప్పుడు 20 శాతానికి పైగా నీరు వృథా అవుతుందని, ఆ నీటిని మళ్ళీ మాండవ్య నది నుంచి సేకరించవలసి వస్తుందని దీనివలన మాండవ్య నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న వ్యవసాయ బోర్లు తాగునీటి బోర్లు ఎండిపోయే అవకాశం ఉందని తెలిపారు. గొర్రెలు, మేకలు, ఇతర పశువులకు తాగే నీరు కూడా అందుబాటులో లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాండవ్య నది గత 20 సంవత్సరాలలో మూడు, నాలుగు సంవత్సరాలు మాత్రమే నీరు పారిందని మిగతా సంవత్సరాలలో ఎండిపోయి ఉందన్నారు. ప్రతి సంవత్సరం తగినంత నీరు లభ్యం కాని మాండవ్య నదిలో నిత్యం నీటితో అవసరమయ్యే హైడ్రో ప్రాజెక్టును పెట్టడం సరైనది కాదన్నారు. గ్రామాల్లో ఉన్న భూములను హైడ్రో పవర్ ప్రాజెక్టుకు తీసుకోవడం వలన రైతులే కాకుండా రైతు కూలీలు, ఉపాధి కూలీలు కూడా శాశ్వతంగా ఉపాధిని కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు తలెత్తి ప్రాజెక్టు చుట్టూ పది కిలోమీటర్లు ఉన్న గ్రామాలన్నీ కూడా ఖాళీ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు తెలిపారు. వీరికి మద్దతుగా ఒపిడిఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది ఈశ్వర్, టిడిపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, ఎపి వడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు మారుతి, శంకర్, చల్లారెడ్డయ్య, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

కస్టమర్లే బ్యాంకులకు మూలనిధి

- ఎపిజిబి జిఎం అనంత పద్మనాభరావు

మాట్లాడుతున్న ఎపిజిబి జిఎం అనంత పద్మనాభరావు

ప్రజాశక్తి-రామాపురం

బ్యాంకులకు కస్టమర్లే మూలనిధి అని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ అనంత పద్మనాథరావు అన్నారు. స్థానిక ఎపిజిబి బ్యాంకు రూ.100 కోట్లు బిజినెస్ చేసిన సందర్భంగా కస్టమర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1985లో స్థాపించిన బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ రూ.100 కోట్ల వ్యాపారం చేయడం అభినందనీయమన్నారు. ఉమ్మడి 5 జిల్లాల్లో మాత్రమే ఏర్పడి గ్రామీణ అభివృద్ధి రైతులే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్గా అవతరించి అన్ని బ్యాంకులకు దీటుగా నాబార్డ్ చేత 43 ఆర్ఆర్బీ బ్రాంచ్లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మొదటి స్థానంలో ఉండడం గర్వించదగ్గ విషయమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ అనంతపద్మనాభరావు అన్నారు ప్రజల చేతనే డిపాజిట్లు చేయిస్తూ తక్కువ వడ్డీతో ప్రజలకే రుణాలు ఇస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న బ్యాంక్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అని ప్రజలకు ఎన్నో విధాలుగా రుణ సదుపాయాలు కల్పిస్తున్నదని వాహన రుణాలు ఇంటి రుణాలు వ్యక్తిగత రుణాలు వ్యవసాయ రుణాలు బంగారు రుణాలు తదితర ఎన్నో రుణాలను ఇస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆర్థిక మాంద్యం వల్ల డిపాజిట్ల కొరత ఉండడం వాస్తవమేనని కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రజల వద్ద నుంచి డిపాజిట్లు సేకరించి ప్రజలకు రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళ తన వ్యక్తిగతంగా మనిషికి రూ.పదివేలు చొప్పున డిపాజిట్లు చేసి అధిక వడ్డీని పొందవచ్చని తెలిపారు. డిపాజిట్‌లలో అధిక వడ్డీ వచ్చే ప్రగతి సిరి 666 రోజులు వీటికి 7.80 శాతం వడ్డీ ప్రగతి సిరి 400 రోజులు 7.4 0 వడ్డీ మంచి పథకాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎపిజిబి రీజినల్ మేనేజర్ రమణ మాట్లాడుతూ అన్ని బ్యాంకులు కన్నా రామాపురం బ్రాంచ్‌లో ప్రజలు రైతులు కస్టమర్లు సహకారంతో రూ.100 కోట్లు వ్యాపార లావాదేవీలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. బ్యాంకు మేనేజర్ మంజుల మాట్లాడుతూ ఖాతాదారుల్లో మెరుగైన సేవలు అందించడమే తన ధ్యేయమని ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా బ్యాంకు సిబ్బంది అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి, ప్రకాష్, బ్యాంక్ సిబ్బంది, కస్టమర్లు, డ్వాక్రా మహిళలు, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి రాయచోటి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన'కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ స్పందన ఆర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక పంపాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శనివారం లోపల క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. జిల్లాలోని హెచ్వోడీలు స్పందన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి సోమవారం స్పందన కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఇప్పటివరకు ఫౌండేషన్ వేసి ఏ ఏ స్టేజీలలో పనులు జరుగుతున్నాయో వాటి వివరాలను తమకు వెంటనే పంపాలన్నారు. కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు ఆర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 23న హిందూపురం నుంచి రాజంపేటకు వచ్చే బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న కోరారు. ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని, రాయలసీమ జిల్లాలకు, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వర, నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సమస్యలు కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జగన్ విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న అప్పటి బిజెపి ప్రభుత్వం 5 కాదు 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని మోసపూరితమైన మాటలు పార్లమెంట్‌లో చెప్పి 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు యాత్ర జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లాలోని రాజకీయ పార్టీలు కూడా ఒకటై ప్రత్యేక హోదా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్రలో అన్నమయ్య జిల్లాల నలుమూలల నుండి విద్యార్థులు, యువజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాజంపేట పట్టణ నాయకులు మన్సూర్, ఆసిఫ్, సాయి, అబ్బాస్, శ్రీను, సాగర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జగన్మోహన్‌రాజు

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మందపల్లిలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ఆయన ప్రారంభించారు. ఇరుజట్లను పరిచయం చేసుకొని కొంతసేపు బ్యాటింగ్ చేసి, క్రికెట్ ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు యువత ఐక్యతగా కలిసిమెలిసి మెలుగుతారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దల విజయసాగర్, రాష్ట్ర బిసి కార్యదర్శి సమ్మెట శివ ప్రసాద్, రాజంపేట యువత అధ్యక్షులు రాము యాదవ్, మండల యువత ప్రధాన కార్యదర్శి సుహైల్, వెంకటేష్ యాదవ్, నాగేంద్ర, నరహరి, బాలకృష్ణ, సన్నీ, తరుణ్, నాగేంద్ర, ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని స్థానిక శ్రీ షిరిడి సాయి మహిళ డిగ్రీ కళాశాలలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వెంకట చలమారెడ్డి మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా అంతరించి పోతున్న మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలని ప్రోత్సహించడానికి ప్రతి ఏటా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయాలకు సంబంధించి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడానికి తమకళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్ : దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ పోటీ పరీక్షలో పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. తమ పాఠశాల నుంచి 573 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా 305 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వీరి నుంచి స్ఫూర్తిని పొంది మిగిలిన విద్యార్థులు కూడా తమ మేధస్సును వెలికి తీసి బాహ్య ప్రపంచానికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్‌ఛార్జి కస్తూరి, చందన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ బృందం పాల్గొన్నారు.

13లోగా దరఖాస్తులు చేసుకోవాలి

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

జిల్లాలోని వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు , మిటీ కార్యకర్తల నియామకం కోసం ఈనెల 13లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పీడీ ఎం. ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 జులై 1 నాటికి అభ్యర్థులు 21 ఏళ్లు పూర్తయి 35 ఏళ్లలోపు వయస్సు కల్గి ఉండాలని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలకు దరఖాస్తు చేసే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

రాయచోటి: స్పందన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్పందన అర్జీలు, రీ-సర్వే, గడపగడపకు మన ప్రభుత్వం, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్. ఆయుష్మాన్ భారత్, తదితర అంశాలపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బియాండ్ ఎస్ఎల్ఎలోని దరఖాస్తులన్నింటినీ వేగంగా పరిష్కరించాలని చెప్పారు. ప్రతి దరఖాస్తుకూ కచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి పూర్తి చేయించాలని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలను ఆదేశించారు. ఇకెవైసి పురోగతిని ఎప్పటికపుడూ పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పకుండా వంద శాతం వేసే విధంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తగు పర్యవేక్షణ ఉండాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, చేసిన పనులకు సంబంధించి బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రీ సర్వే ముటేషన్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేసి ఎప్పటికప్పుడూ భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీవోలు రంగస్వామి, కోదండ రామిరెడ్డి, మురళి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలపై పోరాడేది ఎస్‌ఎఫ్‌ఐ

రాయచోటి టౌన్: విద్యారంగ సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడేది ఎస్ఎఫ్ఐ అని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కమిటీ వేసిన ఎస్ఎఫ్ఐ కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థుల, విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని చెప్పారు. సమాజానికి బాధ్యత గల నాయకులను అందించడంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఎస్ఎఫ్ఐకి సహకరించడం అంటే సమాజ హితంకోరే ప్రతి ఒక్కరీ బాధ్యతగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షుడు రమణ, పట్టణ కార్యదర్శి నరేష్‌బాబు, శివకుమార్, సునీల్, రోహిత్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ రాఘవరెడ్డి

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలియజేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్ల జాబితాలలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని కలెక్టర్ గిరీష అన్నారు. సోమవారం కలెక్టరే ట్‌లోని మినీ విసి హాల్లో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 46,318 మంది గ్రాడ్యుయేట్లు, ఇందులో పురుషులు 30,963 మంది, స్త్రీలు 15,349 మంది, ఇతరులు 6 మంది ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం 43 పోలింగ్ స్టేషన్లున్నాయని చెప్పారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు రాజంపేట నియోజకవర్గంలో పురుషులు 5659, స్త్రీలు 2809, ఇతరులు ఒకరు, మొత్తం 8469 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కోడూరు నియోజవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 4218, స్త్రీలు 1913, మొత్తం 6131 మంది ఓటర్లు ఉన్నారన్నారు. రాయచోటి నియోజవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 5549, స్త్రీలు 2389, ఇతరులు 4, మొత్తం 7942 మంది ఓటర్లు ఉన్నారన్నారు. తంబళ్లపల్లి నియోజవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 4254, స్త్రీలు 1994, మొత్తం 6248 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పీలేరు నియోజవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 6290, స్త్రీలు 2898, మొత్తం 9188 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మదనపల్లి నియోజవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 4993, స్త్రీలు 3346, ఇతరులు 1, మొత్తం 8340 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి జిల్లా మొత్తం 3,565 మంది ఓటర్లుగా ఉన్నారని, పురుషులు 2338 మంది, మహిళాలు 1227 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. రాజంపేట నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 455, స్త్రీలు 237, మొత్తం 692 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కోడూరు నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 342, స్త్రీలు 187, మొత్తం 529 మంది ఓటర్లు ఉన్నారన్నారు. రాయచోటి నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 581, స్త్రీలు 229, మొత్తం 810 మంది ఓటర్లు ఉన్నారన్నారు. తంబళ్లపల్లి నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 128, స్త్రీలు 45, మొత్తం 173 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పీలేరు నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 395 స్త్రీలు 144, మొత్తం 539 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మదనపల్లె నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు పురుషులు 437, స్త్రీలు 385, మొత్తం 822 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీటికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల్లోగా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, ఆర్డీఓలు రంగస్వామి, కోదండరామిరెడ్డి, మురళీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అల్లా ప్రకాష్, బిజెపి శివగంగిరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ యుగంధర్, సిపిఐ సిద్దిగల్ల శ్రీనివాసులు, టిడిపి గాజులు ఖాదర భాష, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి : సిఐ

ప్రజాశక్తి- కలకడ

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సిఐ నాగేంద్ర సూచించారు. మండల కేంద్రమైన కలకడ ఆర్‌టిసి బస్టాండ్ నందు ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవరు తప్పనిసరిగా లైసెన్సులు కలిగిఉండాలని, ఆటోకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉండాలని తెలియజేశారు. ఎవరైనా ఆటోలో మోతాదుకు మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే అపరాధరుసుం తప్పదన్నారు. ఆటోలో నాటు సారా, మట్కా గుట్కా వంటివి సరఫరా చేసినచో కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఆటోలను ఒక వరుస క్రమంలో నిలబెట్టుకుని, ప్రయాణికులకు, ఆర్‌టిసి బస్సులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రతి ఆటోకు స్టేషన్ నుండి నెంబర్ పొందాలని ఆ నెంబరు ఉన్న వ్యక్తి ఆధార్ కార్డుతో కలిసిన చిరునామాను పొందుపరిచిన నెంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆటోలకు నెంబర్లు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలని ఆటోలకు, లౌడ్ స్పీకర్లు పెట్టుకోరాదని ,అలాంటి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిప్పేస్వామి, హెడ్ కానిస్టేబుల్ సునీల్ శశి కుమార్, నాగరాజు, పోలీసు సిబ్బంది, తాతయ్య ,ప్రతాప్ ,రాజేంద్రనాయక్, శ్రీనివాసులు ,మహబూబ్ బాషా, పాల్గొన్నారు.

విద్యార్థికి స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి- కలకడ

గుంటూరులో రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అధ్యక్షతన జరిగిన కొండెన్న ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్కాలర్‌షిప్ ప్రధానోత్సవంలో కలకడ మండల కదిరాయచెరువు గ్రామానికి చెందిన గౌరవం నాగమణి ,పలమయ్య దంపతుల కుమారుడు సందీప్ కుమార్‌కు ఆ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఇవి.నారాయణ రూ.5,116 నగదు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం విద్యార్థి బబిజి శ్రీకాకుళంలో చదువుకుంటున్నాడు.ఈ స్కాలర్‌షిప్‌కు జిల్లా నుండి సందీప్ ఒక్కడే ఉండడం గమనార్హం. సందీప్‌కు అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి- కలకడ

రెండు ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్ఐ తిప్పే స్వామి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో నాటు సారా తరలిస్తూ పట్టుబడి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నాటుసారాను తరలించడానికి ఉపయోగించిన పట్టుబడిన టివిఎస్ స్కూటీ మోటార్ సైకిల్ ఒకటి, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌ను బుధవారం కలకడ పోలీస్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో మొత్తం రూపా యల డిపాజిట్ కట్టి పాల్గొనవచ్చని సూచించారు. టివిఎస్ స్కూటీ ధర 2500 రూపాయలు, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ 15 వేల రూపాయలు ధర నిర్ణయించినట్లు తెలిపారు. 18శాతం జిఎస్‌టి అదనముగా కట్టవలసి ఉంటుం దని పేర్కొన్నారు. ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గర్భిణులు వైద్య సలహాలు పాటించాలి

ప్రజాశక్తి-కలకడ

వైద్యాధికారులు ఇచ్చే సలహాలను గర్భవతులు తప్పనిసరిగా పాటించాలని ఏర్రాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కిషోర్ కుమార్‌రెడ్డి, జవహర్‌బాబులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఏర్రా యపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గర్భవతిపై కార్యక్రమమునకు తప్పక హాజరుకావాలన్నారు. రక్త పరీక్షలలో 10 గ్రాములలోపు ఉన్నవారినందరినీ ఐరన్ సుక్రోజ్ పెట్టాలని, 7 వ మాసం ఉన్నవారు క్రమం తప్పకుండా ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియానకు తప్పక హాజరు కావాలని, అంగన్వాడీ కేంద్రాలలో లభించే గుడ్లు, పాలు, ఆహారం తప్పక తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణి మహిళలు నాలుగు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్య క్రమంలో 34 మంది గర్భిణిలు హాజరు కాగా కష్టతరమైన 12 మందిని గుర్తించినట్లు తెలిపారు. కష్టతరమైన గర్భవ తులను మరికొన్ని పరీక్షల నిమిత్తమై ఉన్నతస్థాయి ఆరోగ్య కేంద్రాలకు పంపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎ హెచ్ఇఒ జయరామయ్య, పిహెచ్ఎన్ కె.సుబ్బరత్నమ్మ, షేక్ ముజీబ్ భాష, సూపర్వైజర్ రెడ్డమ్మ , ల్యాబ్ టెక్నీషియన్ జమీల్ భాష, ఫార్మసిస్టు షరీఫ్ బాషా, గణాంక అధికారి షేక్ ఇస్మాయిల్, స్టాఫ్ నర్స్ భారతమ్మ, ఆరోగ్య కార్య కర్తలు వాణి, శ్రీలక్ష్మి, లక్ష్మీ దేవి, ఎంఎల్‌హెచ్‌పిలు రాజా, సులోచన, అశ్విని, లావణ్య, కనకమ్మ, గోపికృష్ణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - బి కొత్తకోట

సంతూర్ సోపుల కంపెనీ వారి సౌజన్యంతో మహిళలకు తంబళ్లపల్లి పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఈనెల 11న బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా మూడు జార్ల మిక్సర్, రెండవ బహుమతిగా అయిదు లీటర్ల ప్రెజర్ కుక్కర్, మూడో బహుమతిగా 1.5 లీటర్ల ఎలక్ట్రికల్ కెటిల్ సంతూర్ కంపెనీ వారు అందజేయనున్నారన్నారు. ఈ పోటీలు ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు 8328347130 మొబైల్ నెంబరును సంప్రదించి ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.అవకాశాన్ని మండలంలోని మహిళలు,యువతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **నందలూరు** : బుధవారం ఉదయం 9:30 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే 10 కన్సోలేషన్ బహు మతులు, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక గిఫ్ట్ అందజే స్తామ న్నారు.ఈ పోటీలకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరు ముగ్గుపిండి, రంగులు తెచ్చుకోవాలన్నారు. ఈపోటీలకు మహిళలు, విద్యా ర్థినిలు అందరూ అర్హులన్నారు. మహిళలందరూ పాల్గొనాలని కోరారు.

పౌష్టికాహారం పంపిణీ

నందలూరు :మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాయల్ సేవాసమితి అధ్యక్షుడు గంగనపల్లి శ్రీనివాసులు సోమవారం గర్భవతులకు, రోగులకు మండల వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను ఎన్నో చేయాలని సంస్థ అధ్యక్షుడు, సభ్యులను ప్రశంసించారు. కార్యక్రమంలో రాయల్ సేవ సమితి సభ్యులు హరి, భరత్, మల్లి, కుమార్, సరిత పాల్గొన్నారు.

బిసి 'బి' సర్టిఫికెట్ మంజూరు చేయాలి

బి.కొత్తకోట: తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట తహశీల్దార్‌కి మొరుసుకాపు సంఘం తరుపున సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొరుసుకాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి 33జిఒ ప్రకారం బి.కొత్తకోట మండలంలో ఉండే మొరుసుకాపు కుటుంబాలకి బిసి-బి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మొరుసుకాపు కుటుంబంలో విద్యా పరంగా,ప్రభుత్వ పథకాల పరంగా ఎన్నో కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ స్పందిస్తూ ఈ సమస్యపై ఉన్నతాధికారులకి తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారని మొరుసుకాపు సంఘం ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో రమేష్ రెడ్డి, గుడిపల్లి సర్పంచ్ గిరిజా రఘునాథ్‌రెడ్డి, తుమ్మనగుట్ట సర్పంచ్ రుక్మిణి అమరనాథ్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, వేమిలేటికోట సర్పంచ్ రవీంద్రరెడ్డి, టి.సదుం ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, కుమ్మరపల్లి మనోహర్‌రెడ్డి, గుడిపల్లి ఆదిశేఖరెడ్డి, శంకర్‌రెడ్డి, కమ్మాలపల్లి శంకర్ రెడ్డి, చంద్రమాకులపల్లి మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి పల్లెకూ రహదారులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

నియోజకవర్గంలో పల్లె పల్లెనూ కలుపుతూ రహదారులు నిర్మింపచేస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని కోనంపేట, గాలివీడు రోడ్డు నుండి దప్పేపల్లె, గొల్లపల్లె వరకు రూ 1.26 కోట్ల ఎఐఐబి నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్యలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలంలో రూ.10.16 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణాల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. రూ.55 లక్షలతో లక్కిరెడ్డిపల్లె-ఈడిగపల్లె రోడ్ నుండి గొల్లపల్లె రోడ్డు నిర్మిస్తామన్నారు. రూ.1.4 కోట్ల నిధులతో కెజిరోడ్ నుండి కొండావాండ్లపల్లె, విజయనగరం, రూ.1.7 కోట్ల నిధులతో నరసిం హరా జుగారి పల్లె నుండి వడ్డేపల్లె రోడ్, రూ.62 లక్షలతో ఆర్‌వి రోడ్, డి.చాగలగుట్టపల్లె నుండి సింగంరజపల్లె రోడ్, రూ.1.26 కోట్ల నిధులతో కెజి రోడ్ నుండి గొల్లపల్లె రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. రూ.13.50 లక్షల నిధులతో రాయచోటి - వేంపల్లె రోడ్ నుండి రెడ్డివారిపల్లె, రూ.32 లక్షల నిధులతో రాయచోటి- వేంపల్లె రోడ్ నుండి బూడిద గుంటపల్లె, రూ.14 లక్షల నిధులతో రాయచోటి - వేంపల్లె రోడ్డు నుండి కస్తూరిరాజుగారిపల్లె రోడ్డు, రూ.1.18 కోట్ల నిధులతో బండపల్లె నుండి సింగమరాజుపల్లె-మద్దిరేవుల రోడ్,రూ 3.85 కోట్ల నిధులతో పందిళ్ళపల్లె రోడ్ టు గుంటి మడుగు రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. మండల పరిధిలో నూతనంగా పందిళ్లపల్లె నుంచి అప్పలరాజు గారిపల్లె రహదారి నిర్మాణానికి రూ.26 లక్షలు,కేజీ రోడ్ నుంచి మేడిమాకులగుంత రోడ్డు నిర్మాణానికి రూ.67 లక్షలు, కెజి రోడ్ నుంచి ఎం.కొత్తపల్లెకు రూ.26 లక్షలు, కొవ్వూరువాండ్లపల్లె నుంచి తురకపల్లెరోడ్డుకు రూ.26 లక్షలు, గురవయ్య గారిపల్లె నుండి కాకులవరం రోడ్డుకు రూ.90 లక్షల నిధులుమంజూరయ్యాయని, త్వరలోనే రోడ్డు నిర్మాణాల పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఐయుడిఇ ఇ.గోపాల్ రెడ్డి, ఎఇ సందీప్ , ఉప సర్పంచ్ నరేష్, వైసిపినాయకులు సిద్ధారెడ్డి , రంగారెడ్డి, జై చంద్రారెడ్డి రమేష్, ధర్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మల్ రెడ్డి, ఉమా, నంద, కిట్టు, కదిరప్ప, ఓబులేసు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో పిల్లలకు మధ్యా హ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని ఎంపిడిఒ ఆనంద్‌కుమార్, ఎంఇఒ త్యాగరాజులు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని హరి జనవాడ ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రాలను తనిఖీ చేశారు. మధ్యా హ్నం భోజనాన్ని పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్ సరళ పిల్ల లకు ఫిజి యోథెరపీ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్య క్రమాలలో టీచర్లు ఉష, పుష్పలత, ఐఎఆర్‌టి అనురాధలు పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి అభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించాలని డాక్టర్ పావని కోరారు. సోమవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. డాక్టర్లు, వైద్య సిబ్బంది పనితీరు అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తీర్మానించి కమిటీ ఆమో దం తెలిపింది. సమావేశంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారా యణరెడ్డి, ఎంపిడిఒ ఆనంద్‌కుమార్, కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, మెడికల్ షాప్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, డాక్టర్ షబానా ఫాతిమా, శివారెడ్డి పాల్గొన్నారు.

అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి

ప్రజాశక్తి-గాలివీడు

అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పిం చబడుతుందని ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలో 16 గ్రామ సచివాలయాల్లో రోజుకు 9 వేల మంది కూలీలు పనిచేసుకునే అవ కాశం ఉందని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో ఉపాధిహామీ కింద 90 రోజులుగాను 24వేల రూపాయలు తక్షణమే ఇవ్వడం జరుగుతుందని, బేస్మెంట్ పై ఉన్న గృహాలకు దరఖాస్తు చేసుకోవాలనిపేర్కొన్నారు. ఆధార్ నెంబరు, జాబ్ కార్డు నెంబర్‌తో ఫీల్డ్ అసిస్టెంట్ గాని ఇంజి నీరింగ్ అసి స్టెంట్ గాని సంప్రదించి వారు కలిస్తే వారు పని కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వెలిగల్లులో 4.80 లక్షల చేపలు విడుదల

ప్రజాశక్తి-గాలివీడు

వెలిగల్లు రిజర్వాయర్లో ఉచితంగా 4.80 లక్షల రోప్ చేప పిల్లలను వెలిగల్లు రిజర్వాయలో విడుదల చేసినట్లు వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా ప్రతి ఏడాది చేప పిల్లలను ఉచితంగా రిజ ర్వాయర్‌లో వదులుతున్నామని అన్నారు. మత్స్యకారులు కూడా ఉచితంగానే చేపలు పట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి మైనార్టీ నాయకుడు ఎస్.కె.ఖాదర్‌మోదీన్, వెలిగల్లు సర్పంచ్, ఎంపిటిసి మహబూబ్ బాషా మాజీ కో-ఆప్షన్ బాబా ఫక్రుదీన్, జిల్లా మత్స్యశాఖ అధికారి సుస్మిత, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు సుబ్బ నరసయ్య, జి.మోహన్ కృష్ణ, ఇరిగేషన్ కృష్ణమూర్తి, వీరభద్ర ఆంజనేయ ఒడ్డి, ఫారుక్‌భాష, మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

నేటి నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గాలివీడు

ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెంబర్ 1ని రద్దు చేయాలని సిఐటియు మండల ఉపాధ్యక్షుడు సద్దల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వం ఇచ్చిన జిఒకు నిరసనతో పాటు గేటు వద్ద సిఐటియు జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు, ఆశవర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, విఆర్‌ఎలు, తోపుడుబండ్ల యూనియన్, హమాలి యూనియన్, ఆటోయూనియన్, మిడ్‌డేమీల్స్ చెందిన సిఐటియు కార్యకర్తలు, నాయకులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ముందస్తు తనిఖీలతో ప్రమాదాలు అరికట్టవచ్చు

ప్రజాశక్తి-ములకలచెరువు

ముందస్తు తనిఖీలతో గ్యాస్ వల్ల జరిగే ప్రమాదాలు అరిక ట్టవచ్చునని ములకలచెరువు ఉషశ్రీ ఇండెన్ గ్యాస్ నిర్వహకులు మహేష్ అన్నారు. ఆదివారం మండలంలోని నాయుని చెరువుపల్లె, కదిరినాథునికోట గ్రామాల్లో గ్యాస్ వాడకం, భద్రతపైన అవగాహన కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ వద్ద జరిగే ప్రమా దాలు ముందస్తుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. గ్యాస్ వినియోగం అయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలన్నారు. సురక్షణ రబ్బర్ ట్యాబ్ను నిర్దేశిత గడువులోగానే గ్యాస్ సిబ్బంది ద్వారా మార్చు కోవాల న్నారు. స్థానిక ఏజెన్సీ గోడౌన్ నందు ఫైబర్ సిలిండర్లు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ పర్యటనను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-కలికిరి

మండలంలో మంగళవారం జరగబోయే ఎంపీ మిథున్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు ఎపి ఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కలి కిరిలోని వైసిపి నాయకులు సతీష్ రెడ్డి నివాసంలో కార్యకర్తలతో ఎంపీ పర్య టనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో కలికిరిలో జరి గిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపనలు చేయడంతో పాటు కలి కిరి పట్టణంలో ఉన్న మసీదులను పర్యటించి వాటి అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. సాయంత్రం మూడు గంటలకు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఉంటుందని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, వైసిపినాయకులు సతీష్‌రెడ్డి, ఎస్టిడిహరి, బాలాజీ, ఫయాజ్, వార్డు మెంబర్లు ఖాదర్ బాషా, విశ్వనాథ్ పాల్గొన్నారు.

యు డైస్‌పై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి- కలకడ

యునైటెడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ స్కూల్ ఎడ్యుకేషన్ తర్వాత నిర్వహించినట్లు ఎంఇఒ మునీంద్ర నాయక్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వచ్చే ఏడాది కావలసిన పార్టీ పుస్తకాలు, దుస్తులు ,వారికి కావలసిన మౌలిక వసతులు అంచనా పై డైస్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉపాధ్యాయులు వద్ద పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన వివరాలు సేకరించిన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రంగవల్లి పోటీలు

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సిటి జన్ సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం పోటాపోటీగా ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణయితలుగా ఎం పిడిఒ సౌభా గ్యమ్మ, ఎపిఒ వసుంధర, నాగిరెడ్డిపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ పుష్పలత వ్యవహరించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు ఈనెల 12వ తేదీన బహుపదులను అందజేస్తామని సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు పోతురాజు మస్తానయ్య, ఆర్ముగం విశ్వనాథ్ తెలిపారు

సంపద పునరుద్ధరణకు రూ.3 లక్షలు మంజూరు

కురబలకోట: చెత్త నుండి సంపద కేంద్రం పునరుద్ధరణకు 3 లక్షలు రూపాయల మంజూరు చేసినట్లు ఎంపిపి దస్తగిరి, ఎంపిడిఒ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రం ను గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం తో వదిలేశారని అన్నారు. కావున ప్రస్తుతం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వాడుకలోకి తీసుకురావాలని ఎంపిపి ఆదేశించారు. పునరుద్ధరణ కోసం మండల పరిషత్ నిధులను 3 లక్షలు రూపాయలు మంజూరు చేసి సోమవారం పనిని ప్రారంభించి సంపద కేంద్రంలో మొలచిన కంపచెట్లును తొలగించినట్లు చెప్పారు. షెడ్డు పునరుద్ధరణ కార్యక్రమము ప్రారం భించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత మనోహర్ , జడ్పిటిసి జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, ఇఒఆర్‌డిఎస్ అబ్దుల్‌షుకూర్ పంచాయతీ కార్యదర్శి కె.శేషగిరి కుమార్ పాల్గొన్నారు.

కోడిపందేలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ

బి.కొత్తకోట : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోడిపందెం,జూదం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రామ్మోహన్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ సంక్రాంతి పర్వదినం వేళ గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున కోడి పందెం, జూదాలు జరిగే అవకాశం ఉందని, వీటికి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జూదం, కోడిపందెలు నిర్వహించినా, ఆడినా కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు. బి.కొత్తకోట మండలం కర్ణాటక సరిహద్దులో ఉండటంతో అక్రమమద్యం రవానాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

అండర్ బ్రిడ్జి రోడ్డుకు మరమ్మతులు

నందలూరు : మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి లత ఆదేశాల మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి, రోడ్డు మర మ్మతులు యుద్ధ ప్రాతిపదికతన జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమ వారం జడ్జి మాట్లాడుతూ నందలూరులోని రైల్వే అండర్ బ్రిడ్జి, రోడ్డు బాగా లేదని, వర్షపు నీరు నిలబడి , దోమలు పెరిగిపోతున్నాయని, రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. మహమ్మదాలీ అడ్వకేట్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నందలూరు నందు 2022వ సంవత్సరం నవంబర్ నెల 28వ తేదీన పిఎల్‌సిలో అర్జీ సమర్పించారని తెలిపారు. దీనిని పిఎల్‌సి నెంబర్ 58/2022 గా నమోదు చేశామని తెలిపారు. డివిజనల్ రైల్వే మేనే జర్‌కు నోటీసులు జారీ చేయగా, వారు నందలూరు జడ్జి ఎదుట హాజరై 15 రోజులు సమయం అడిగి, గడువు మేరకు సోమవారం రోడ్డు పనులు మొదలుపెట్టారని తెలిపారు. బ్రిడ్జి నందు వీధి దీపాలు కూడా వేయాలని ఆదేశించినట్లు చెప్పారు.కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయండి

ప్రజాశక్తి- బి.కొత్తకోట :

పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాల సముదాయ ప్రణాళిక, తయారీపై ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు సోమవారం మండల వనరుల కేంద్రం నందు శిక్షణా కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ రెడ్డిశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రాథమిక అవసరాలు, పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలు వేయడం, వంటగది, ప్రహరి గోడ, తాగునీరు, సైన్స్‌ల్యాబ్, ఆటవస్తువులు, గ్రంథలయాపుస్తకాలు, తరగతి గదులకు మరమ్మతులు, టాయిలెట్స్, బల్లలు తదితర వాటికి అవసరమగు బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌పిలు ఆదినారాయణ, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు,పాల్గొన్నారు.

సానిపాయిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వీరబల్లి : క్రీడలతో శారీరక అభివద్ధితో పాటు మానసికోల్లాసం కలుగు తుందని ఎమ్మెల్యే వేడా మల్లికార్జున్‌రెడ్డి తనయుడు మేడా కృష్ణ తేజరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సానిపాయి పంచాయతీలో మాజీ ఎంపిటిసి సీతారామరాజు, రాజంపేట రెవెన్యూ డివిజన్ చైర్మన్ కోటగుంట రవిశంకర్, చందురాజు ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ను మేడ కృష్ణ తేజ రెడ్డి, సిఐ లింగప్పలు ప్రారంభించారు. 32 టీములకు 32 క్రికెట్ కిట్లు ఎమ్మెల్యే చనువుతో కృష్ణ తేజరెడ్డి అందజేశారు. 32 టీములు క్రీడాకారులతో ఆ ప్రాంతం సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు కృష్ణ తేజ రెడ్డి బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సీతారామరాజు, రాజంపేట రెవిన్యూ డివిజన్ చైర్మన్ రవిశంకర్, కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి, చందు రాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గండికోటలో సినీ స్టూడియో నిర్మించాలి

కడప అర్బన్: గండికోటలో సినిమా స్టూడియో నిర్మిస్తే అటు సినీ పరిశ్రమ విస్తరిం చడమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి జిల్లా మరింత అభివృద్ధి చెందు తుందని గండికోట రాజవం శీయులు పెమ్మసాని ప్రభాకర్ నాయుడు అభిప్రా యపడ్డారు. సోమవారం రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యదర్శి కొండూరు జనార్ధన్ రాజు ఆధ్వర్యంలో గండికోట 900వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కడప నగరం హోటల్ గ్రాండ్ ఇన్‌లో అతిథులతో కలిసి గండికోట ఫోటోల ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోటకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఒబెరాయ్ హోటల్స్ రావడం, స్టార్ హోటళ్లు, విల్లాల నిర్మాణమయ్యే అవకాశాలు పెరిగాయన్నారు. ఇప్పటికే కోటలో సినిమా షూటింగ్లు జరుగుతున్నాయని, స్టూడియో నిర్మిస్తే ఆ ప్రాంతం దశ మారుతుందన్నారు. సంస్థ చీఫ్ ప్యాట్రన్ లయన్ మానస చిన్నపరెడ్డి మాట్లాడుతూ వెడ్డింగ్ షూట్లతోపాటు గండికోటలో తరుచూ వివాహాలు, షార్ట్ ఫిల్ము నిర్మిస్తున్నారని, ఫ్రీ కోట్ టెంట్ల ద్వారా పెద్ద ఎత్తున పర్యాటకులకు వసతులు కల్పిస్తూ స్థానికులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, గ్రాండ్ ఇన్ హోటల్ అధినేత చిన్నప్పరెడ్డి, పండ ట్రావెల్స్ అధినేత సయ్యద్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, గౌరీశంకర్లు పలువురు టూరిజం అభిమానులు పాల్గొన్నారు.

యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి : చమర్తి

ప్రజాశక్తి-నందలూరు

నేటి యువతకు క్రీడలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకునేందుకు ఎంతో దోహదపడతాయని విద్యావేత్త, టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. సోమవారం అరవపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీ లను ఆయన ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎద్దుల విజయ సాగర్, బౌలింగ్ వేయగా, ఆయన బ్యాటింగ్ చేసి క్రీడాకారులను, క్రీడాభిమానులను అబ్బు రపరిచారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ నాయ కులు సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా జ్ఞాపకశక్తి పెరగడం తో పాటు నాయకత్వ లక్షణాలు మెరుగు అవతాయని అన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మునిస్వామి, చామంచి పెంచలయ్య, కానకుర్తి వెంకటయ్య, కుర్రా మణి, తెలుగుయువత తోట శివశంకర్, కొండిశెట్టి సుదర్శన్, సమ్మెట ఉమామహేష్, ఆకుల వెంకటేష్, గుర్రం కొండ రామయ్య, ఆర్గనైజర్స్ పల్లెగ్రీష్మంత్ రెడ్డి, మాడపూరి శ్రీరాములు, పోతు రాజు మస్తాన్, సిపిఐ మహేష్, సాంరాజ్, గురుప్రసాద్, కల్లూరు సుబ్బరాయుడు, వెంకటరమణ,క్రీడాకారులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో రాజీపడేదిలేదు

పుల్లంపేట : పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణలో రాజీ పడేది లేదని సర్పంచ్ ఆకేపాటి శ్రీని వాసు లురెడ్డి పేర్కొ న్నారు. సోమవారం పుల్లం పేట పట్టణ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య, వీధిదీపాల నిర్వ హణ కార్యక్రమాలు నిర్వ హించారు. చెత్తను తొలగించడంతోపాటు వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శీతాకాలం కావడం చేత నెమ్మువాతావరణ పరిస్థితులు ఉండడం వలన ఈగలు, దోమలు అధికమై వ్యాధు లు ప్రబలే అవకాశం ఉందన్నారు.పట్టణంలోని ప్రతి వీధిలోనూ చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేసి వాటిని సుదూర ప్రాంతాలకి తరలించి నట్లు పేర్కొన్నారు. పుల్లంపేట పంచాయతీ మొత్తం వీధి దీపాలు మరమ్మతులు చేయించినట్లు చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతారని అన్నారు. ఇంటి ముందు మురుగు, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆర్థిక లావాదేవీల కేసులో ముగ్గురు అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలలో వచ్చిన గొడవల వలన ముగ్గురిని అరెస్టు చేసినట్లు మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ విజయ్ కుమార్, మధుసూదన్, హరిబాబు ముగ్గురూ కలిసి స్థలాలు కొనడం, అమ్మడం చేసేవారని, మధుసూదన్ కు అతని స్నేహితుడైన నడిగడ్డకు చెందిన లక్ష్మీపతి నాయుడుతో కలిసి మొలకల దిన్నె పంచాయితీ సర్వేనెంబర్ 7/2 లో భూమి కొనుక్కున్నారని తెలిపారు.సదరు సర్వే నంబర్లు కల్గిన భూమి కలికిరి మండలానికి చెందిన రామచంద్రా రెడ్డికి భాగం కలదని, మదనపల్లి అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో ఓఎస్ నెంబర్ 278/2022 కేసు వేశాడని తెలిపారు. ఆ కేసులో రాజీ కోసం రామచంద్ర రెడ్డి కి, లక్ష్మీపతి నాయుడు, మధుసూదన్ ఇద్దరు కలిసి 4 లక్షల రూపాయలు ఇవ్వాలని, పెద్ద మనుషుల సమక్షంలో తీర్మానం చేసుకున్నారని పేర్కొన్నారు. తీర్మానం ప్రకారం 2022, డిసెంబర్ 29న లక్ష్మీపతి నాయుడు మధుసూదన్లు నాలుగు లక్షల రూపాయలు రామచంద్ర రెడ్డికి ఇచ్చారని తెలిపారు. అడ్వకేట్ ద్వారా కోర్టులో రాజీ పత్రం ద్వారా రాజీ పడ్డారని అన్నారు. రామచంద్ర రెడ్డి అతని తమ్ముడు రమణారెడ్డి లు 4 లక్షలు రూపాయ లు తీసుకొని కోర్టులోని క్యాంటీన్ వద్ద, వారి కారులో కూర్చుని ఊరికి బయలు దేరుతూ వుండగా, అదే సమయంలో విజయ్ కుమార్, మధుసూదన్, హరి బాబు కలిసి వారి కారు వద్దకు వచ్చి, కార్ డ్రైవర్ సీట్‌లో ఉన్న రామచంద్రరెడ్డి తమ్ముడు రమణారెడ్డిని పెద్ద మనుషులు చెప్పిన విధంగా మాకు రావలసిన కమిషన్ గురిం చి మాట్లాడగా వారు ఇవ్వక పోవడంతో దానికి మీరు ఎలా ఇవ్వరో చూస్తాం అంటూ వారి వద్దనున్న 4 లక్షల రూపాయలు లాక్కుని అక్కడి నుండి పరార య్యారని పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన పిర్యాదు స్వీకరించి ప్రత్యేక బృందా లుగా గాలింపు చర్యలు చేపట్టగా నిందితులు స్వయంగా పెద్దమనుషుల స్టేషన్‌లో లొంగిపోయారని తెలిపారు. నేరం అంగీకరించడంతో వారిని అదుపు లోకి తీసుకుని వారి నుంచి 4 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకొని, కేసు నమో దు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఐలు సాధిక్‌అలీ, శివాంజనేయులు, ఎస్ఐ హరిహరప్రసాద్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఐదుగురు జూదరులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

గుట్టు చప్పుడు కాకుండా జూదమాడుతున్న ఐదుగురిని బి.కొత్తకోట పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఎస్ఐ రామ్మోహన్ కథనం మేరకు వివరాలు. మండలంలో పేకాట, కోడిపందెముల నిర్వహణపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. మండలంలోని దిన్నెమీద పల్లి సమీపం లోని పొలాల్లో రహస్యంగా జూదమాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు. వారివద్ద నుండి రూ.26,830 నగదు స్వాధీనం చేసుకు న్నామని, నిందితులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పేకాట, కోడిపందెములు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌నాయక్, కానిస్టేబుల్ లక్ష్మీనా రాయణ, నాగేంద్ర, అంబ్రమేష్, వెంకటరమణ పాల్గొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని పాపేపల్లి పంచాయతీ స్థానిక గ్రామానికి సమీపంలో పేకాట ఆడుతున్నట్లు పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్‌కు సమాచారం రావడంతో పేకాటశిబిరాలపై దాడులు చేసి 7మందిని అదుపులోకి తీసుకొని అరెస్టుచేసి నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదుచేసి వారి నుండి రూ.15270 రూపా యలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారం హరినాథ్, మహమ్మద్‌బాషా, ఓబులేసు, యువరాజ్, అల్లాబకాష్, నరసింహులు, మధుప్రసాద్‌లు ఉన్నారని తెలిపారు.

వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-పీలేరు

వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అటవీ శాఖ నిఘా విభాగం ఎఫ్ఆర్ఓ వెంకటరమణ తెలిపారు. ఆది వారం డిఎఫ్ఒకు అందిన సమాచారం మేరకు తాను తన సిబ్బందితో కలిసి పీలేరు-చిత్తూరు జాతీయ రహదారిలోని అశోక్‌నగర్ సమీపంలో కాపు కాసా మని అన్నారు. సోమవారం తెల్ల వారుజామున అక్కడికి చేరుకున్న ఓ వాహనం ప్రభుత్వ వాహనంతో ఉన్న తమను గుర్తించిన సదరు వాహనంలోని డ్రైవరు, నలుగురు వ్యక్తులు వాహనం వదలి పారి పోయారని అన్నారు. అది గమనించి వెంటనే సదరు ప్రదేశాన్ని తనిఖీ చేసినా హరితం లేకుండా పోయి ఉదని చెప్పారు. అనంతరం ఆ వాహనాన్ని పరిశీలించగా అందులో 11 ఎర్రచందనం దుంగలను గుర్తించి, వాటిని వాహనంతో సహ పరిశీలించగా వాహనంలో 11ఎర్రచందనం దుంగలను గుర్తించామన్నారు. వాహనంతో సహా వాటిని అటవీ క్షేత్రాధికారి కార్యాలయానికి తరలించి, కొలతలు, తూకం వేసినట్లు తెలిపారు. పట్టుబడిన వాహనంతో సహా 11 ఎర్రచందనం దుంగల విలువసుమారు రూ.14 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ తనిఖీలో తనతో పాటు ఎఫ్ఆర్ఓ ఎన్. వెంకట్రమణ, పీలేరు ఎఎంఎ ఎఫ్‌బిఒ కుప్పస్వామి, ప్రొటెక్షన్ వాచర్లు ఎ.దేవేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

వాహనం,ఎర్రచందనం దుంగలతో పీలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం